# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం 6 జూలై 2025 పేజీలు 8


# అక్రమ సంబంధంపై మందలించిన...

# భర్తను హత్య చేసిన భార్య

## ఆలస్యంగా వెలుగు చూసిన.. హత్యా ఉదంతం..



భర్తను చంపిన భార్యా రాధా..



హత్యకు గురైన అంజిలప్ప.. ఫైల్‌ఫోటో..

- బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న దారుణ ఘటన..
- మహబూబ్‌నగర్ జిల్లా
- ఇద్దరు పిల్లల తల్లి.. ప్రియుడి మోజులో పడి భర్తను కడతేర్చిన కిరాతకురాలు..
- తాగివచ్చి చిత్రవధ చేస్తున్నాడనే నెపంతో భర్త హత్యకు భార్య మరణ శాసనం..
- సాధారణ మరణంగా చిత్రీకరించి.. ఆపై బంధువులను కూడా నమ్మించింది..
- చివరికి అంత్యక్రియల సమయంలో మృతుడిపై బయట పడిన గాయాలు..
- పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతుని కుటుంబ సభ్యులు..
- నిందితురాలును అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్‌కి తరలించారు..

అక్రమ సంబంధంతో ప్రియుడి మోజులో పడి, గంటల తరబడి, ఫోన్‌లో మాట్లాడుతున్న భార్యను మందలించిన పాపానికి, భర్తనే కడతేర్చి కటకటాల పాలైంది.. వారి ఇద్దరు పిల్లలను ఒంటరి వాళ్ళను చేసింది.. సామాజిక మాధ్యమాలలో నిత్యం ఏదోఒక అక్రమ సంబంధాలతో దారుణ ఘటనలు చూస్తున్నాం.. ఆ కాసేపటి క్షణాల కోసం, ఈ మధ్యనే ప్రియునితో కలిసి కన్న తల్లినే కడతేర్చిన ఘటనలు.! కుట్రలు, కుతంత్రాలు, ప్రియుడిని చేరుకునేందుకు.. తమ ముగ్గురు పిల్లలను విషంపెట్టి చంపిన ఓమహిళా ఉదంతం మరువక ముందే.. ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారనే విషయాన్ని మరిచిని, ఓ వివాహిత కట్టుకున్న భర్తను, అత్యంత పాశవికంగా కడతేర్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 5:

-2 లో



పత్రికా సమావేశంలో బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ ఉపేందర్..




227 ప్రభుత్వ భూమి ఆక్రమణకై నర్సరీ ఏర్పాటు..

# 227 కేసు విచారణ...

# ఈనెల 26కి వాయిదా..!

## 353.35 ఎకరాల ప్రభుత్వ భూమి వ్యవహారంలో కొత్త రిట్‌పిటిషన్‌లు..

- హైకోర్టు ఆదేశాలతో 227 కేసు విచారణను మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి అప్పగింత..
- 2004 హైకోర్టు ఆదేశాలను అప్పటి కలెక్టర్ పరిగణలోకి తీసుకోలేదని అభ్యర్థన..
- నాటి హైకోర్టు ఆర్డర్‌ను మరోసారి పరిశీలించాలనే అభ్యర్థనపై ఆదేశాలు..
- శనివారం(జూలై-5) కేసు విచారణలో కొత్తగా మరో రిట్‌పిటిషన్ దాఖలు..
- ఉర్దూ పత్రాల తప్పుడు అనువాదంతో 227 కబ్జాకు గురైనట్లు మాజీ సర్పంచ్ స్పష్టం..
- సంబంధిత "ట్రాన్స్‌లేట్" ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను అడిషనల్ కలెక్టర్‌కి అందజేత..
- సాయినాథ్ సొసైటీ అండ్ రెవెన్యూ తరపున వాదనలు వినిపించిన ప్లీడర్‌లు..
- తదుపరి వాయిదాలో(జూలై-26న) మాజీ సర్పంచ్ వాదనపై విచారణ..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 8/5/24 show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq. yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277


227లో సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డుకు తహశీల్దార్ జారీచేసిన నోటీసు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 5:

సుమారు రూ.30 వేలకోట్లు విలువైన బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాల పోరంబోకు భూ వివాదంపై.. హైకోర్టు ఆదేశాలతో, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే విచారణ ప్రారంభించారు.. ప్రభుత్వ భూమి ఆక్రమణ దారుల "ఎన్‌వోసి" అభ్యర్థనపై 2001లోనే సీసీఎల్‌ఏ కమిషనర్ తిరస్కరించింది.. 2004 లో హైకోర్టు డైరెక్షన్‌తో అప్పటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సుదీర్ఘ విచారణ అనంతరం 2009 సెప్టెంబర్ 9న, నాటి జాయింట్

-3 లో

# చట్టాలు తెలియకుండా పనిచేస్తున్నారు



- అధికారుల తీరుపై హైకోర్టు వ్యాఖ్య
- శిఖం పట్టా.. శిఖం సర్కారీ భూములు వేర్వేరు
- శిఖం పట్టాదారులు పరిహారానికి అర్హులే

హైదరాబాద్ పెన్ పవర్:చట్టాలు తెలియకుండా అధికారులు పని చేస్తున్నా రని హైకోర్టు వ్యాఖ్యానించింది. రెవెన్యూ చట్టాల గురించి నీటిపారుదలశాఖ అధికారులు కనీస అవ గాహన పెంచుకోవాలని సూచించింది. శిఖం పట్టా భూములు, శిఖం సర్కారీ భూములు వేర్వేరని, శిఖం పట్టాదారులు పరిహారానికి అర్హులేనని హైకోర్టు తేల్చి చెప్పింది. కాళేశ్వరం

-2 లో

# రేవంత్ కు బేసిన్ లు తెలియదు...

# బెండకాయలు తెలియదు

- రైతు సమస్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేటీఆర్
- సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని సవాల్
- అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శ

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాగునీటి

-2 లో





# అక్రమ సంబంధంపై మందలించిన.. భర్తను హత్య చేసిన భార్య..

## మద్యం మత్తులో వేధింపులు..

అంజిలప్ప నిత్యం మద్యం సేవించి, తన మనసులో మెదులుతున్న అక్రమ సంబంధంపై అనుమానంతో భార్యను, నలుగురిలో ఆ వేధింపుల వల్లనే, అంజిలప్పను హత్యచేసినట్లు పోలీసుల విచారణలో నిందితురాలు రాధ వెల్లడించినట్లు బాచుపల్లి ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.. గత నెల 22వ తేదీన రాత్రి అంజిలప్ప మద్యం మత్తులో పడి ఉండగా గొంతు నిలిమి హత్య చేసిందని. 23వ తేదీ ఉదయం తన భర్త సహజంగానే మరణించాడని తాను పనిచేస్తున్న చోట కార్మికుల నమ్మించి అంత్యక్రియలకై అంజిలప్ప బాడీని స్వగ్రామానికి తరలించింది.. స్వగ్రామంలో అంజిలప్ప గొంతుపై చారలు ఉండటాన్ని, మృతుని సోదరుడు అనుమానంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్న పోలీసులు శవ పరీక్ష నిర్వహించి అంజిలప్పను హత్య చేసినట్లుగా గుర్తించి, సంబంధిత ఎఫ్ఐఆర్ ను బాచుపల్లి పోలీసులకు బదిలీ చేసినట్లు ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.. బాచుపల్లి పోలీసులు రాధను అదుపులోకి తీసుకొని విచారించగా, ఆమె చేసిన నేరాన్ని అంగీకరించిన, నిందితురాలును పోలీసులు రిమాండ్ కి తరలించారు.

- మొదటి పేజీ తరువాయి

ప్రియుడితో మాట్లాడొద్దని మందలించిన భర్తను మద్యం మత్తులో ఉండగా,భార్య గొంతు నులిమి చంపిన దారుణ ఘటన బాచుపల్లి పియస్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.. కేసు పూర్వపరాలు, బాచుపల్లి ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం..! మహబూబ్నగర్ జిల్లా నారాయణపేట్ మండలం, రామకృష్ణయ్యపల్లి గ్రామానికి చెందిన అంజిలప్ప, 2014 సంవత్సరంలో రాధ అనే మహిళని వివాహం చేసుకున్నాడు.. వీరికి ఇద్దరు పిల్లలు. భార్యాభర్తలు ఇరువురు జీవనోపాధి కోసం కొంత కాలం ముంబై వెళ్ళి కూలిపని చేసుకునేవారు.. ఆ మహానగరంలో తమ, జిల్లా ప్రాంతవాసితో రాధకు పరిచయం ఏర్పడింది.. తరచూ గంటల తరబడి ప్రియుడితో ఫోన్లో మాట్లాడుతూ ఉండగా, కనిపెట్టిన భర్త అంజిలప్ప, భార్యతో ఊరుకు వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నాడు.. కానీ ఆర్థిక ఇబ్బందులతో మనసు మార్చుకుని హైదరాబాద్లో ఉండిపోదామని భార్య రాధా, భర్త అంజిలప్ప, ముంబై నుండి హైదరాబాద్కి చేరుకున్నారు.. గత కొన్ని నెలల క్రితం బాచుపల్లిలోని ప్రతీక్ కన్స్ట్రక్షన్లో రాధా, అంజిలప్ప కూలీలుగా చేరారు..

## రేవంత్ కు బేసిన్ లు తెలియదు... బెండకాయలు తెలియదు

- మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టులు, రైతు సమస్యలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్క్లబ్కు తాము వస్తామని, చర్చకు సిద్ధపడేందుకు సీఎంకు 72 గంటల సమయం ఇస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రికి బేసిన్ల గురించి గానీ, ప్రాజెక్టుల గురించి గానీ కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి తరలిపోతున్నాయని, నియామకాలు ఆయన వ్యక్తులకే దక్కుతున్నాయని ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో నీళ్ల వాటాలో అన్యాయం జరగడం వల్లే తెలంగాణ ఉద్యమం పుట్టిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం రైతుబంధును నాట్లు వేసే సమయంలో ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వచ్చే ముందు రైతు భరోసా ఇస్తోందని విమర్శించారు. ఇప్పటివరకు రైతులకు ఎకరానికి 19 వేల రూపాయలు ఎగ్గొట్టి అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చంద్రబాబుకు కోవర్ట్ అని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ సమర్థించారు. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టుగా చెప్పారని, ఆయనను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. తాము కల్పించిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటూ సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటోందని మండిపడ్డారు.సీఎం తన సభల్లో బూతులు మాట్లాడుతూ రంకెలు వేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. చర్చకు కేసీఆర్ అవసరం లేదని, తామే చాలని అన్నారు. మందబలంతో కాకుండా 10-15 మందితోనే ప్రెస్క్లబ్కు వస్తామని, మీడియా ముందే అన్ని విషయాలు తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## చట్టాలు తెలియకుండా పనిచేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టు కుడికాలువ 9వ ప్యాకేజీ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం మల్కపేట గ్రామ పెద్దచెరువు వద్ద పనులు చేపట్టరాదని, చెరువును నీటితో నింపకుండా ఆదేశాలివ్వాలంటూ ఆ గ్రామానికి చెందిన రైతులు వేర్వేరుగా రెండు పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ పనుల వల్ల జీవనాధారమైన పంటలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. పట్టా భూములని, భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలంటూ మే 9న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ కాళేశ్వరం కుడి ప్రధాన కాలువ 12 కిలోమీటర్లు ఉంటుందని, దీనికింద సిరిసిల్ల, వేములవాడ, కోనారావుపేట మండలాల్లో 25,694 ఎకరాల ఆయకట్టు సాగవుతుందన్నారు. మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్తా, సుద్దాల, రామన్నపేట, మరుపాకల గుండా కుడి ప్రధాన కాలువ వెళుతుందని, ఇక్కడ రైతులు తరచూ పనులను అడ్డుకుంటున్నారన్నారు. మల్కపేట చెరువు (పెద్దచెరువు) కోనారావుపేట మండలం వరకు 9.200 కి.మీ. పూర్తయిందని, అక్కడి వరకు నీటిని వదులుతున్నట్లు తెలిపారు. మల్కపేట, నాగారం, సుద్దాల, మరుపాక చెరువులను నీటితో నింపడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగి పంటలకు ఉపయోగపడుతుందన్నారు. పిటిషనర్ల భూములు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నాయని, భూసేకరణ చట్టప్రకారం వీటికి పరిహారం చెల్లింపు ఉండదన్నారు.

ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి భూ రెవెన్యూ చట్టంలో 1317 ఫసలి సెక్షన్ 24 కింద శిఖం సర్కారీ భూములు ప్రభుత్వానికే చెందుతాయన్నారు. ఇక్కడ రైతులకు శిఖం పట్టా భూములని, రెవెన్యూ రికార్డుల్లో కూడా పట్టా భూములుగా నమోదయ్యాయన్నారు. శిఖం పట్టా భూముల్లో కాళేశ్వరం కుడికాలువ పనులు చేపట్టేట్లయితే భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలన్నారు. శిఖం సర్కారీ భూములైతే పనులను కొనసాగించవచ్చంటూ పిటిషన్లపై విచారణను మూసివేశారు.

## రైతుల వద్ద అధిక కమిషన్ వసూలు చేస్తే చర్యలు తప్పవు.

## రైతు సంక్షేమమే మాకు ముఖ్యం : చిలుక మధు





**ఎల్బీనగర్ పెన్ పవర్ జూలై 05:** గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్ లో శనివారం ఉదయం నిర్వహించిన కమిషన్ ఏజెంట్స్ సమావేశంలో పాల్గొన్న గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. ఇట్టి సమావేశానికి మార్కెటింగ్ డిపార్ట్మెంట్ నుండి ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పి.ప్రసాద్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇతరుల లైసెన్స్ పేరుతో నడుస్తున్న బినామీ ఏజెంట్లపై చర్యలు, మరియు కమిషన్ ఏజంట్లు తీసుకోవాల్సిన బాధ్యతలపై చర్చించడం జరిగిందని. మార్కెట్ బయట రైతుల ముసుగులో నడుస్తున్న దళారి వ్యవస్థ పై కూడ చర్యలు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్

వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర చారి సభ్యులు మచ్చేందర్ రెడ్డి లక్ష్మి, గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, ఇబ్రహీం, జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, నవరాజ్, రఘుపతి రెడ్డి తో పాటు మార్కెట్ కార్యదర్శి ఎండి వహీద్, రాఘవేంద్ర తో పాటు కమిషన్ ఏజెంట్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# 227 కేసు విచారణ.. ఈనెల 26కి వాయిదా..!


TRUE TRANSLATION FROM URDU TO ENGLISH

LETTER FROM OFFICE OF COLLECTOR, JAGIRS, KESARI JOLGA AND BAHADURPALLY ETC, AREA

DATED 19TH AMARDAD, 1348 FASLI

Outward No. 245

From:
Moulvi Khaja Ahmed Ali Siddiqui,
Collector Jagirs.


To:
Muqaddam Patwari,
Village Bahadurpally Jagir.

Sub: Application of Mr. Timori Krishna Murty in respect of Grant of Patta for lands under Survey Nos. 52, 228, extent: Ac. 1-26 Guntas. Land Revenue Rs.0-4-0 Dry land.

With reference to the above subject and in continuation of this office letter No. 139, dated 1st Amardad, 1348 Fasli, you are hereby informed that the date for the auction sale of the lands under Survey Nos. 52 and 228 had been fixed and a notification was duly issued. However, neither the concerned person appeared on the scheduled date, nor did you present yourself.

Accordingly, the land under Survey Nos. 52 and 228, measuring Acre 1–26 Guntas with a land revenue of Rs. 2-4-0 (dry land), pertaining to Timori Krishna Murthy, was considered based on his application for the grant of Patta. Upon request of the Office In-charge and after due inspection of the said land, Patta has been granted in favour of Timori Krishna Murthy, S/o Naga Bhushanam, R/o General Bazar, Secunderabad. Therefore,

Dr. Faheemuddin Ahmed
Asst. Professor
Department of Translation
Maulana Azad National Urdu University,
Hyderabad.


TRUE TRANSLATION FROM URDU TO ENGLISH

LETTER FROM OFFICE OF COLLECTOR, JAGIRS, KESARI JOLGA AND BAHADURPALLY ETC, AREA

DATED 19TH AMARDAD, 1348 FASLI

Outward No. 243

From:
Moulvi Khaja Ahmed Ali Siddiqui,
Collector Jagirs.

To:
Mr. Timori Krishna Murty, S/o Naga Bhushanam,
R/o Secunderabad.


Sub: Application of Mr. Timori Krishna Murty S/o Naga Bhushanam, in respect of Grant of lands Patta Poramboke Bahadurpally.

With reference to above subject, this is to inform you that on your name Patta has been approved for the land under Survey No, 227, in Village Bahadurpally Jagir for which you have to remit the amount of Rs. 35-0-0 Osmanian Currency, towards measurement fees. But you do not complete the acceptance.

You are advised to remit the above amount and give the acceptance within two days in this office, so that Patta orders will be handed over to you.

Sd/- Collector
Date: 12-9-48 Fasli


Dr. Faheemuddin Ahmed
Asst. Professor
Department of Translation
Maulana Azad National Urdu University,
Hyderabad.


necessary action may be taken as per the order. His name should be recorded in the current year's Jamabandi and included in the Muqaddam Chinna. Physical possession of the land under Survey Nos. 52 and 228 should be handed over to him, and the land revenue shall be recovered from him regularly.

Copy to: Timori Krishna Murthy, S/o Naga Bhushanam, R/o General Bazar, Secunderabad. With reference to your application dated 27th Ardibehisht, 1348 Fasli, the Patta for your land under Survey Nos. 52 and 228, measuring Acre 1–26 Guntas (dry land), with land revenue of Rs. 2-4-0, has been approved. You are directed to take physical possession of the said land from the Patwari of Village Bahadurpally.Please ensure that the land revenue is paid regularly to the Government. In case of any delay or default in payment, the dues will be recovered by forfeiture of the property, and no claims or objections in this regard will be entertained.

Sd/- Collector
Date: 23-9-1348 Fasli

Dr. Faheemuddin Ahmed
Asst. Professor
Department of Translation
Maulana Azad National Urdu University,
Hyderabad.


Copy to: Mr. Krishna Murthy Sahab Sahu, Resident of Secunderabad.

You are hereby informed that the account of the amount paid by you has been duly submitted to this department by the Collector. Consequently, the Patta has been restored in your favour.

You may take possession of the land and continue to use it as before. Kindly ensure that the fixed revenue installments are paid regularly without fail.

Copy to: Krishna Murthy Sahab Sahu, resident of Secunderabad. It is to inform you that account of your paid amount has been submitted in this department by the Collector, and the Patta is restored in favour of you. You may posses the land and use it as per past and pay the fixed revenue instalment regularly without fail.

Dr. Faheemuddin Ahmed
Asst. Professor
Department of Translation
Maulana Azad National Urdu University,
Hyderabad.

**బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాల్లో క్రయవిక్రయాలు, అక్రమ రిజిస్ట్రేషన్‌లు నిలిపివేసి, ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.. సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవశంకర్ 2024 జనవరి 8న చట్టవిరుద్ధంగా విక్రయించి రిజిస్ట్రేషన్‌లు చేయడంపై చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ శివునూరి సుజాత శ్రీహరి డిమాండ్ చేస్తున్నారు.. ప్రభుత్వ భూమిని గెలవడానికి ప్రభుత్వ భూమిని విక్రయించే స్థాయికి కబ్జాదారులు దిగటం అధికారుల వైఫల్యంగా ఆరోపణలు వస్తున్నాయి..**

**దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.. ఈ భూమి తమదే అంటూ హైకోర్టులో కొత్తగా మరో రిట్‌పిటిషన్ వేసినట్లు తెలుస్తోంది.. ప్రస్తుతం హైకోర్టు ఆదేశాలతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ విచారణలో ఉన్న 227 ప్రభుత్వ భూమి కేసును కొంతకాలం వాయిదా వేయాలని, కొత్త రిట్‌పిటిషనర్ కోరినట్లు సమాచారం.. ఈ వ్యవహారంతో 227 కేసు విచారణ మరికొన్ని సంవత్సరాలు పడుతుందని బోగట్ట..**

- మొదటి పేజి తరువాయి

కలెక్టర్ జగన్మోహన్ ఐఏఎస్, సర్వే నెం. 227 మొత్తం ప్రభుత్వ భూమిగా నిర్ధారించి ప్రొసీడింగ్ జారీ చేశారు.. ఆతర్వాత 227 కేసు మళ్ళీ హైకోర్టు పరిధిలోనే ఉన్నప్పటికీ..! 2004 నాటి హైకోర్టు ఆదేశాలను పరిగణలోకి తీసుకోలేదని..! మరోసారి పునర్ పరిశీలన చేయాలనే అభ్యర్ధన మేరకు 227 భూ వివాదం విచారణను మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి హైకోర్టు అప్పగించింది..

## విచారణలో కీలక అంశాలు వెలుగులోకి..

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఉత్కంట బరితంగా వాదనలు జరిగినట్టు సమాచారం.. ప్రభుత్వ తరపున ప్లీడర్, మరియు సాయినాథ్ సొసైటీ తరపు న్యాయవాది ఇరువురు వాదనలు వినిపించారు.. అనంతరం 1938 ఫసిల్ ప్రకారం ఉర్దూ పత్రాల అనువాదంలో, 227 ఆక్రమణ దారులు అవకతవకలకు పాల్పడినట్లు బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ శివునూరి సుజాత శ్రీహరి, స్పష్టమైన ఆధారాలతో గతవారం జిల్లా కలెక్టర్‌కి సమర్పించిన విషయం తెలిసిందే.. మరోవైపు ఈ కేసు విచారణలో భాగంగా శనివారం వాయిదాకు హాజరైన మాజీ సర్పంచ్ కీలక ఆధారాల ఒరిజినల్ అనువాదం పత్రాలను విచారణ అధికారి అడిషనల్ కలెక్టర్‌కి సమర్పించారు.. ఈ అనువాదంపై తదుపరి వాయిదా(ఈనెల 26న)లో వాదనలు వినిపించే అవకాశం ఉందని పిటిషనర్ మాజీ సర్పంచ్ శివునూరి సుజాత శ్రీహరి అభిప్రాయం వ్యక్తం చేశారు..


నోటీసులిచ్చిన సురేందర్ రెడ్డి అక్రమ షెడ్డు ఇదే..చర్యలు నిల్..ఫైల్‌ఫోటో

# కొన్ని రోజులైతే కల్లుదుకాణం దగ్గర చర్చకు రమ్మంటడేమో: జగ్గారెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు సెకండ్ బెంచ్ లీడర్స్ అని అన్నారు కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి. బనకచర్లపై చర్చిద్దాం రమ్మని సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కు సవాల్ విసిరితే..కేటీఆర్ చర్చకు వస్తానంటారేంటని ప్రశ్నించారు. రేవంత్, కేసీఆర్ మధ్యల ఈ సెకండ్ బెంచ్ లీడర్లు ఎందుకొస్తున్నారని అన్నారు జగ్గారెడ్డి. ఎక్కడైనా ప్రజాసమస్యలపై అసెంబ్లీలో చర్చిద్దాం రమ్మని ప్రతిపక్షం డిమాండ్ చేస్తది కానీ..తెలంగాణలో పరిస్థితి రివర్స్ లో ఉందన్నారు జగ్గారెడ్డి. కేసీఆర్ చర్చకు వస్తానంటే సీఎం అసెంబ్లీ పెడుతానంటున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి సవాల్ విసిరితే కేటీఆర్ మధ్యలొచ్చి..ప్రెస్ క్లబ్ కు రా..గోల్ఫ్ క్లబ్ కు రా అంటున్నాడు..కొన్ని రోజులైతే కల్లు దుకాణం దగ్గర చర్చకు రమ్మంటాడేమోనని సెటైర్లు వేశారు జగ్గారెడ్డి.

బనకచర్ల కానీ..రైతు సమస్యలపైన ఇతర ఏ సమస్యలపైనా కానీ చర్చకు సిద్ధమని ఎల్బీ స్టేడియం సభలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కు సవాల్ విసిరిన సంగతి తెలిసిందే..అయితే ఇవాళ జూలై 5న స్పందించిన కేటీఆర్ రేవంత్ సవాల్ కు తాను సిద్ధమని అన్నారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్లో 8వ తేదీన 11 గంటలకు చర్చ వస్తామని కేటీఆర్ ప్రతి సవాల్ విసిరారు.దీనిపై కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ కు రేవంత్ సవాల్ విసిరితే కేటీఆర్ వస్తానంటున్నారని ఫైర్ అవుతున్నారు.





# ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం 2.0

- ఏపీ జైలు శాఖ ఐజి ఇండ్ల శ్రీనివాసు.ను కమిటీ ఆన్ ఆడిట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రిజన్స్ చైర్మన్ గా నియమించిన కేంద్రం
- జైళ్లలో అత్యాధునికరణ పనులకు శ్రీకారం, కేంద్ర ప్రభుత్వం పోలీస్, న్యాయవ్యవస్థ జైల్ శాఖ అనుసంధాన ప్రక్రియ





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జూలై 5:**
కేంద్ర ప్రభుత్వం పోలీస్ న్యాయవ్యవస్థ జైల్స్ సౌజన్యంతో ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం 2.%ా% తో కేంద్ర ,రాష్ట్ర జైళ్లలో అత్యాధునిక టెక్నాలజీ వ్యవస్థ కు శ్రీకారం వివరాలు తెలియపరిచిన ఆంధ్రప్రదేశ్ జైలు శాఖ ఐజి ఇండ్ల శ్రీనివాస్. విశాఖ కేంద్ర కారాగారం లో విలేకరులతో మాట్లాడుతూ.
రాష్ట్రంలో ఉన్న జైళ్లలో సూపరిండెంట్లకు14 లాప్టాప్ 108 కంప్యూటర్లు ప్రింటర్లు స్కానర్లు మంజూరు చేయడం జరిగిందని,జిల్లా,కేంద్ర, మహిళల కారాగారాల సూపరిండెండెంట్ లకు14 లాప్టాప్ లు, కంప్యూటర్లు ఇవ్వడం జరిగిందని, ఖైదీలకు సంబంధించిన సమాచారాన్ని నిక్షిప్తపరిచి సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎఫైర్స్ కి అనుసంధానం చేయడం జరుగుతుందని సమాచార సౌలభ్యత కోసం వీటిని అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రక్రియ ద్వారా సాంకేతికతను పరిపాలనను అనుసంధానం చేసే దిశగా ఈ ఆధునిక ప్రక్రియను వాడుకులోకి తీసుకుని రావడం జరుగుతుందని, తద్వారా సమాచార సేకరణ సమాచార క్రమబద్ధీకరణ సమాచార నిల్వలకు సంబంధించి అత్యంత గోప్యంగా వీటిని ఉంచడం జరుగుతుందని దానికోసం ఈ నూతన అత్యాధునిక వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా వ్యక్తిగత పూర్తి సమాచారాన్ని పొందుపరచడం అవసరాన్ని బట్టి ఆ వ్యక్తి యొక్క పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడం అవ్వడానికి వ్యవస్థ ఉపయోగపడుతుందని, ఖైదీలు యొక్కప్రతి ఒక్కరి వ్యక్తిగత సమాచారం దేశం మొత్తం అధికారులకు తెలుస్తుందని తద్వారా సమయము సమాచారము అత్యంత వేగవంతంగా చేరవేయడం జరుగుతుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం దేశం లో రాష్ట్రాలు ఉన్న సీసీ కెమెరాలు వ్యవస్థ వాటి యొక్క పనితీరు మొత్తం కూడా ఎంతవరకు వీటిని వినియోగంలోనికి తీసుకుని వచ్చారు అన్నది కేంద్రం ఆడిట్ కమిటీని వేసింది ఇందులో నలుగురు జైలు శాఖ అధికారులు,ఇద్దరు బి పి ఆర్ డి అధికారుల మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ ఎఫైర్స్ నివేదిక మేరకు నియమించడం జరిగిందని, కమిటీ ఆన్ ఆడిట్ ఆఫ్ టెక్నాలజీ ఇన్ ప్రిజన్స్ చైర్మన్ ఇండ్ల శ్రీనివాసు ను నియమించింది.ఇందులో 20 రాష్ట్రాలను ఎంపిక చేయడం జరిగిందని ఈనెల 20 నుండి 20 రాష్ట్రాలలో కమిటీ ఐదు నెలల పాటు పర్యటించి ఇదే సంవత్సరం డిసెంబర్ నెలలో నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్, కెమెరా యొక్క క్వాలిటీ ఫిక్సెల్స్ టెక్నికల్గా వాటి యొక్క పనితనం కెమెరా ఎంత పరిధిలో వీడియో క్యాప్చర్ చేయడం జరుగుతుంది అనే అంశాలను, పర్యటనలు ఎంపిక చేసిన జైల్ల నే కాకుండా నిర్ణయం మేరకు వేరే ప్రాంతాలను కూడా ఉన్న జైలను కూడా సందర్శించడం జరుగుతుం దని,ముఖ్యంగా ఇ - ప్రీజన్స్ ఇ -సిస్టం పనితీరు క్యాప్చర్ చేస్తున్న డేటా రక్షణ చర్యలు సీసీ కెమెరా పనితీరు మొదలగు అంశాలపై పర్యవేక్షణ ఉంటుందని వీటిలో గ్రేడ్లు ఉంటాయని ఉత్తమ గ్రేడ్ కనబరిచిన జై లను కూడా గుర్తించడం జరుగుతుందని తెలియజేశారు.

# మీ చర్మం స్వచ్ఛంగా ఉండాల.. జస్ట్ ఈ జ్యూస్, టిని తాగి చూడండి..





హైదరాబాద్ పెన్ పవర్:ప్రతిఒక్కరు చర్మ సౌందర్యం కాపాడుకోవడానికి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంటారు. ఇంకా ఈ కాలంలో అయితే ముఖ్యంగా మహిళలు చాల రకాల అలవాట్లు పాటిస్తుంటారు. అయితే చర్మ సౌందర్యం ప్రభావం కావటానికి ఏంటి కారణం, చర్మ సౌందర్యంని ఎలా కాపాడుకోవాలి అని ఎప్పుడైనా ఆలోచించారా..

మన శరీర ఆరోగ్యం చాల కారణాల వల్ల ప్రభావం అవుతుంది. ఇందుకు ముఖ్యమైన విషయం ఏంటంటే పేగు ఆరోగ్యం. చర్మం లేదా హార్మోన్ల బ్యాలెన్స్ వంటి సంబంధం లేని చోట్ల కూడా పేగు ఆరోగ్యం ప్రాభావమైతే లేదా క్షిణిస్తే చాల ప్రభావాన్ని చూపుతుంది. అందువల్ల మనం తాగే కొన్ని పానీయాలు ముఖ్యంగా పరిగణనలోకి తీసుకోవాలి.

ఒక ఇన్స్టాగ్రామ్ అకౌంట్ వీడియోలో ప్రముఖ డాక్టర్ సౌరభ్ సేథి శరీర ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపే మూడు పానీయాలను సిఫార్సు చేస్తున్నారు. అయితే ఇది వైద్య సలహా కాదు. కానీ మీరు మొటిమలతో ఇబ్బంది పడుతున్న లేదా చాల రకాల ప్రయత్నాలు చేసి విసుగు చెందితే ఈ పానీయాలు మీకు చాల ఉపయోగపడొచ్చు. ఇతని ఇన్ట అకౌంటుకి 1 మిలియన్ కంటే ఎక్కువ మంది ఫాలోవర్స్ కూడా ఉన్నారు.

**స్పియర్మింట్ టీ :** చర్మం శరీరంలోని అతిపెద్ద అవయవం అలాగే వ్యాధిలను నివారించడానికి దాని పట్ల మనం శ్రద్ధ వహించాలి. సాధారణంగా ప్రజలు స్పష్టమైన, ఆరోగ్యకరమైన చర్మాన్ని కోరుకుంటారు. స్పష్టమైన, ఆరోగ్యకరమైన చర్మం పొందటానికి అలాగే మొటిమలను తగ్గించడానికి స్పియర్మింట్ టీ బెస్ట్ పానీయాలలో ఒకటి. ఇది హార్మోన్లను కంట్రోల్ చేయడంలో సహాయపడు తుంది ఇంకా పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్ (PCOS)తో బాధపడుతున్న వారికి వారికి చాల ఉపయో గపడుతుంది.

**టార్ట్ చెర్రీ జ్యూస్:** టార్ట్ చెర్రీ జ్యూస్ మీ ఆహారంలో ఉండాల్సిన ఒక విలువైన పానీయం, ఎందుకంటే ఇది కండరాలు తిరిగి ఆరోగ్యంగ ఉండటానికి ఉపయోగపడే బెస్ట్ వాటిలో ఒకటి. ఇందులో సహజ యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ అయిన ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి తీవ్రమైన వ్యాయామం వల్ల కలిగే ఒత్తిడి తగ్గించడంలో సహాయపడతాయి. ఈ టార్ట్ చెర్రీ జ్యూస్ మీ నిద్రను కూడా మెరుగుపరుస్తుంది, దీని సహజ మెలటోనిన్ కంటెంట్ శరీరం కోలుకునే ప్రక్రియకు చాలా సహాయం చేస్తుంది.

**చమోమిలే టీ:** మంచి నిద్ర కోసం చమోమిలే టీ బెస్ట్ పానీయం. దీని గురించి ఇప్పటికే చాల మందికి తెలిసి ఉంటుంది. ఎందుకంటే
చమోమిలే అపిజెనిన్ అత్యంత సహజ వనరులలో ఒకటి అని అధ్యయనాలు చెబుతున్నాయి, ఇది నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# వరల్డ్ బిర్యానీ డే ... మన హైదరాబాదీ బిర్యానీ టేస్ట్ చేద్దామా..!




**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రతి సంవత్సరం జూలై నెలలోని మొదటి ఆదివారాన్ని ప్రపంచ బిర్యానీ దినోత్సవంగా జరుపుకుంటున్నారు.. ఈ సంవత్సరం (2025) మాత్రం జూలై 6 వ తేదీన బిర్యానీ దినోత్సవం వచ్చింది. ఆ రోజు ఆదివారంగా ఉంది. సో.. రేపు ఆదివారం బిర్యానీ దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా బిర్యానీ ప్రేమికులు.. దీన్ని ఆస్వాదించటానికి రెడీ అవుతున్నారు.జులై 6 ప్రపంచ బిర్యానీ దినోత్సవం సందర్భంగా స్పెషల్? స్టోరి.

హైదరాబాద్ బిర్యానీ అంటే సెలబ్రిటీలకే సెలబ్రిటీ... శతాబ్దాల నాటి బిర్యానీ ఎప్పటికప్పుడు నగరాన్ని రుచుల విశ్వంలో రారాజుగా నిలబెడుతూనే ఉంది. బిర్యానీ పేరు వినిపిస్తే హైదరాబాద్ గుర్తుకొస్తుంది. ఈ టేస్ట్ ఎన్ని దేశాలు తిరిగినా దొరకదు. హైదరాబాద్?లో అడుగుపెట్టినవాళ్లని 'మీకేం కావాలి?' అంటే 'బిర్యానీ' అని మనసులోని కోరికను క్షణాల్లో చెబుతారు. 'గోల్కొండ కోట, అందమైన ప్యాలెస్ లను తర్వాత చూద్దాం! ఆ రాయల్ కిచెన్లో పుట్టిన హైదరాబాద్ బిర్యానీని ముందు ఆరగిద్దాం' అంటారు.

హైదరాబాద్లో ఏ గల్లీలో నడిచినా బిర్యానీ ఘుమఘుమలే ముక్కుపుటల్ని తాకుతాయి. హైదరాబాద్ బిర్యానీ తినలేదంటే.. జీవితంలో మంచి టేస్ట్ మిస్ అయినట్లేనని ఫుడీస్ అంటరు. ఈ బిర్యానీ కోసం వాడే మిర్చి, మసాలా, ఇతర స్పైసెస్ చాలా ప్రత్యేకం.

వండే తీరు కూడా ఇతర బిర్యానీల కంటే డిఫరెంట్ ఉంటది. 'హైదరాబాద్ బిర్యానీ' అని వరల్డ్ ఫేమస్ కావడానికి ఇదే కారణం. బిర్యానీ ఇక్కడ పుట్టిందనడానికి ఆధారాలు లేవని హైదరాబాద్ బిర్యానీకి జీవి ట్యాగ్ ఇవ్వడానికి మూడేళ్ల కింద నిరాకరించినరు. బిర్యానీ ఎక్కడ పుట్టినా, మరచిపోలేనంత రుచిగా హైదరాబాద్? లో నే మారింది! బిర్యానీ అంటే హైదరాబాద్! హైదరాబాద్ అంటే బిర్యానీ

దక్కన్? ని పాలించిన మొదటి నిజాంకి బిర్యానీ అంటే చానా ఇష్టం. అందుకే రాయల్ కిచెన్ బిర్యానీ వండేటోళ్లు. ఈ సంప్రదాయాన్ని ఆ తర్వాత నిజాములూ కంటిన్యూ చేసినారు. అట్ల నిజాం రాజుల చీఫ్ చెఫ్? లు.. చేపలు, జింకలు, రొయ్యలు, ఊరేడు పిట్ట, కుందేలు, చికెన్, మటన్, బీఫ్ తో 50 రకాల బిర్యానీలను తయారు చేశారు. వాళ్ల కృషే హైదరాబాద్ బిర్యానీని యూనిక్ గా నిలబెట్టింది. మొఘులుల మూలాలున్న లక్నో, కలకత్తా బిర్యానీలని వెనక్కినెట్టి.. మన బిర్యానీ వరల్డ్ ఫేమస్ గా నిలబడింది.

**బిర్యానీ అంటే?..**

బిర్యానీ ఎక్కడ పుట్టింది అనేదానికి ఇప్పటివరకు ఖచ్చితమైన ఆధారాలు లేకపోయినా... దీని మూలాలు మాత్రం పశ్చిమాసియాలో ఉన్నాయి. బిర్యానీ పర్షియన్ పదం నుంచి వచ్చినది. బిర్యాన్ అంటే... ఉడికించడానికి ముందు ఫ్రై చేయడం అని అర్థం. బిరింజీ అంటే 'రైస్' అని అర్థమట..!

1398లో టర్కీ వాళ్లకు, మంగోలియన్స్? కు మధ్య జరిగిన యుద్ధాల్లో సైనికులకు బిర్యానీ డైట్? గా ఇచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. ఇది బలవర్ధకమైన ఆహారం కాబట్టి సైనికుల కోసం తయారు చేశారని అంటున్నారు. టర్కీ యుద్ధం తర్వాత చాలామంది రాజులు యుద్ధ సమయంలో బిర్యానీని సైనికులకువండించి, వడ్డిస్తూ వచ్చినరు.


మొఘలులు తీసుకొచ్చారట

బిర్యానీని మన దేశానికి తీసుకొచ్చింది. మొఘల్ చక్రవర్తులే. ఆఫ్ఘనిస్తాన్ మీదుగా వచ్చిన మొఘలులు.. వస్తూ ఆఫ్ఘాన్ స్పైసెస్ తీసుకొచ్చినారు. ముందుగా వాటితోనే బిర్యానీ చేసేవాళ్లు తర్వాతి కాలంలో మన దేశంలో లభించే స్పైసెస్? తో బిర్యానీ వండటం మొదలు పెట్టినరు. మొఘల్స్ రాయల్ కిచెన్? లో రోజూ బిర్యానీ ఘుమఘుమలు పొగలు కక్కేవి. కలకత్తా, లక్నో బిర్యానీల్లో–మొఘలుల బిర్యానీ తాలూకు మూలాలు ఉన్నయి.. టిప్పు సుల్తాన్ వెజిటేరియన్ హిందూ చెఫ్ ని తన ఆస్థానంలో పెట్టుకోవడం వల్ల... తహ్రీయి వెజిటబుల్ బిర్యానీ తయారైంది.

**రాయల్ కిచెన్ టు రెస్టారెంట్స్**

రాయల్ కిచెన్స్ లో రాజులకు ఇష్టమైన ఫుడ్ ఎప్పుడూ పొయ్యి మీద ఘుమఘుమలాడుతూనే ఉండేది. అలాంటి వాటిలో బిర్యానీ కూడా ఒకటి. వందల ఏళ్లు బిర్యానీ రాయల్ ఫుడ్స్ గానే కిచెన్? ను ఏలింది. పూర్వం రాయల్ ఫ్యామిలీ, ధనవంతులే బిర్యానీ తినేవాళ్లు. రాచరికం పోవడంతో నెమ్మదిగా ఆ బిర్యానీ.. రాయల్ కిచెన్స్ దాటి రెస్టారెంట్స్ లోకి అడుగుపెట్టింది..మరి ఇంకెందుకు ఆలస్యం వరల్డ్? బిర్యానీడే సందర్భంగా హైదరాబాద్? బిర్యానీ టేస్ట్? చేసేద్దాం. . .!

# తెలుగుదేశం నేతల బాహాబాహీ... తొలి అడుగులోనే తప్పటడుగులు




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీలో ఆధిపత్య పోరు నడుస్తుంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పార్టీ అధినేతగా పార్టీని 2029 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి తేవాలని భావిస్తుంటే నేతలు మాత్రం విభేదాలతో వెనక్కు లాగుతున్నట్లు కనిపిస్తుంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు గ్రూపులతో కొట్లాడుకు కుంటున్నారు. బాహాబాహీకి దిగుతున్నారు. ఇది ఏ ఒక్క ప్రాంతానికో పరిమితమయితే దానిని సర్దుబాటు చేయవచ్చు. కానీ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. చంద్రబాబు నాయుడు, లోకేశ్ మాటలను కూడా బేఖాతరు చేస్తూ కొందరు నేతలు వ్యవహరిస్తున్న తీరు పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. ఇలాగే కొనసాగితే 2029 ఎన్నికల్లో గెలుపు సంగతి పక్కన పెడితే ఎన్నిసీట్లు వస్తాయన్నది కష్టమేనని టీడీపీ సోషల్ మీడియాలోనే కామెంట్స్ వినపడుతున్నాయి.

**నంద్యాల జిల్లాలో డిష్యూం.. డిష్యూం...**

నంద్యాల జిల్లాలో పరిస్థితి తీసుకుంటే అక్కడ పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరికి, ఎమ్మెల్యేలకు పొసగడం లేదు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి సమాచారం లేకుండా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఆ నియోజకవర్గానికి రావడంతో బుడ్డా అనుచరులను ఆమెను అడ్డుకున్నారు. మరొక వైపు ఏరాసు ప్రతాప్ రెడ్డి ఇంటిపై కూడా దాడికి దిగారు. తాము సమాచారం ఇచ్చినా బుడ్డా రాజశేఖర్ రెడ్డి కార్యక్రమానికి హాజరు కాలేదని బైరెడ్డి అనుచరులు చెబుతున్నప్పటికీ ఈ గ్యాప్ మరింత పెరిగేదిగానే ఉంది. కేవలం బుడ్డాతో మాత్రమే కాదు.. బైరెడ్డి శబరికి మిగిలిన ఎమ్మెల్యేలతో కూడా సఖ్యత లేదని తెలుసుకున్న అధినాయకత్వం ఆమెను అమరావతికి పిలిపించింది.

**కడప జిల్లాలో...**

మహానాడును కడప జిల్లాలో పెట్టి పదికి పది పదిస్థానాలను కైవసం చేసుకోవాలని చంద్రబాబు పిలుపు నిస్తే పులివెందుల నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ ఇన్ ఛార్జి బీటెక్ రవి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇద్దరి మధ్య అధికారులు, కార్యకర్తలు నలిగిపోతున్నారు. మరొక వైపు కడప నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవి రెడ్డికి, పట్టణ పార్టీ అధ్యక్షుడికి మధ్య విభేదాలు తలెత్తాయి. ఇక ప్రొద్దుటూరులోనూ అంతే. కమలాపురం నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి. ఇక అనంతపురం పట్టణ నియోజకవర్గంలో టీడీపీ ద్వితీయ శ్రేణి నేతను హత్యకు ప్లాన్ ఎమ్మెల్యే అనుచరులు ప్లాన్ చేశారన్న ఆరోపణలతో కొంత పార్టీ ఇబ్బంది పడింది.

**కల్యాణదుర్గం నియోజకవర్గంలో...**

ఇక కల్యాణదుర్గం నియోజకవర్గంలో స్టాంపుల కుంభకోణంలో అమిలినేని సురేంద్ర బాబుపై ఆరోపణలు రావడం వెనక టీడీపీ నేత ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు ఉన్నం మారుతి ఉన్నారన్న విషయం తేలింది. చిత్తూరు జిల్లాలోనూ ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. చిత్తూరు జిల్లాలో కూడా అనేక నియోజకవర్గాల్లో నేతలకు, ద్వితీయ శ్రేణి నేతలకు మధ్య పొసగడం లేదు. గ్యాప్ ఎంతగా పెరిగిందంటే గత నాలుగు రోజులుగా జరుగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో ఎవరూ పాల్గొనకపోవడం దీనికి అద్దం పడుతుందని అంటున్నారు. మొత్తం మీద తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సీరియస్ గా తీసుకుంటే తప్ప ఈ విభేదాలు పరిష్కారం అయ్యే సూచనలు కనిపించడం లేదు.

## ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ మరణిస్తే ఇన్సూరెన్స్ క్లెయిమ్ రాదు.. తేల్చేసిన సుప్రీం కోర్టు



హైదరాబాద్ పెన్ పవర్:రోడ్డు ప్రమాదాలు సర్వ సాధారణంగా మారిపోయాయి. అయితే కొందరు తాము స్పీడుగా చేసే ర్యాష్ డ్రైవింగ్ అలవాట్ల వల్లే ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు సహజంగా చూస్తూనే ఉంటాం. దీనికి సంబంధించిన ఒక కేసులో తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు గురించి అందరూ తప్పక తెలుసుకోవాల్సిందే. ప్రయాణ సమయంలో తమ ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదానికి గురై చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు మోటార్ వాహనాల చట్టం కింద ఇన్సూరెన్స్ పరిహారాన్ని చెల్లించక్కర్లేదని సుప్రీం ధర్మాసనం తాజాగా ఒక తీర్పు వెలువరించింది. జస్టిస్ పిఎస్ నరసింహా, ఆర్ మహదేవన్ ధర్మాసనం రూ.80 లక్షల పరిహారానికి సంబంధించిన కేసులో ఈ తీర్పు వెలువరించారు. కారు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులు పరిహారంపై కర్ణాటక హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించా వాదనలు విన్న కోర్టు ఈ మేరకు తీర్పును ప్రకటించింది. గత నవంబరులో కారు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా అతని చట్టపరమైన వారసులు దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు తిరస్కరించింది. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోమని సుప్రీం ధర్మాసనం బెంచ్ వెల్లడించటంతో ఆ కుటుంబానికి నిరాశ మిగిలింది. ప్రయాణ సమయంలో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి నిర్లక్ష్య వైఖరి, ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదం జరిగి వ్యక్తులు మరణించినా లేక గాయపడినా దానిపై కుటుంబ సభ్యులు క్లెయిమ్ కోసం కోరటం కుదురదని కోర్టు తేల్చేసింది. ఇలాంటి సందర్భాల్లో చట్టాల ఉల్లంఘనకు పాల్పడిన వ్యక్తి తన సొంత తప్పులకు పరిహారం పొందినట్లు అవుతుందని హైకోర్టు పేర్కొంది.

## తిరుమలలో క్యూలైన్ లు ఎంత పొడవున్నాయో తెలుసా.. నేటి రద్దీ?

హైదరాబాద్ పెన్ పవర్:తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. శనివారం కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. సహజంగా శనివారం తిరుమలలో భక్తుల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. వెంకటేశ్వరస్వామికి అత్యంత ఇష్టమైన రోజు కావడంతో శనివారాలు తిరుమలలో ఏడుకొండల వాడిని దర్శించుకుంటే కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తారు. అందుకే శనివారం అత్యధికంగా భక్తులు హాజరవుతారు. శుక్రవారం నుంచి భక్తుల రద్దీ మొదలవుతుంది. శుక్ర, శని, ఆదివారాల వరకూ తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది.

**రద్దీ ఎక్కువ కావడంతో...**

తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. సామాన్య భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు శ్రీవారి అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. క్యూ లైన్ లలో ఇబ్బంది పడకుండా ఎక్కువ సేపు వేచి ఉండే వారి కోసం మొత్తం పన్నెండు అన్న ప్రసాద కౌంటర్లను ఏర్పాటు చేశారు. నిరంతరం భక్తుల దర్శనంపై అధికారుల పర్యవేక్షణ కొనసాగుతుంది.

**హుండీ ఆదాయం...**

ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. బయట వరకూ క్యూ లైన్ లో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి ఉదయం టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం ఇరవైనాలుగు గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు ఆరు నుంచి ఏడు గంటల సమయం పడుతుంది.

# శపథాలు పక్కన పెట్టి సొంత పార్టీలో ఏం జరుగుతుందో తెలుసా పవనూ?

హైదరాబాద్ పెన్ పవర్:జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇంకా 2024 ఎన్నికల తరహాలోనే ఆలోచిస్తున్నారు. వైసీపీ పై విమర్శలు చేయడం మాని తమ ప్రభుత్వం ఏం చేయనుందో చెబితే బాగుంటుంది. మళ్లీ వైసీపీని అధికారంలోకి రానివ్వనంటూ శపథాలు చేసినంత మాత్రాన ఈసారి సాధ్యం కాకపోవచ్చు. 2024 ఎన్నికలకు,2029 ఎన్నికలకు చాలా తేడా ఉంటుంది. అప్పుడంటే పవన్ కళ్యాణ్ ను అధికారంలో అప్పటి వరకూ ఎవరూ చూడలేదు. పవన్ కళ్యాణ్ కు అధికారం ఇస్తే తమకు మంచిజరుగుతుందని భావించారు. అంతేకాదు కూటమి ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే శక్తి జనసేనానికి ఉందని నమ్మి ప్రజలు ఓటేశారు.




**ఏడాదికే అర్థమయిందా?**

కానీ ఏడాదికే విషయం అర్థమయిపోయిందని జనసేన పార్టీ నేతలే అంటున్నారు. తాము మొన్నటి ఎన్నికల్లో పార్టీకోసం కష్టపడి జెండాను మోసి త్యాగాలు చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పట్టించుకోకపోయినా అడిగే నాధుడే లేని వాపోతున్నారు. అనేక మంది జనసేన నాయకుల్లో ఇదే అభిప్రాయం ఉంది. ప్రశ్నించే తత్వాన్ని పవన్ కోల్పోయారని, కేవలం రాజీ పడుతూ తన పదవి కోసమే ఉన్నారన్న కామెంట్స్ ఆ పార్టీ నేతల నుంచే వినిపిస్తున్నాయి. తాము గత ఎన్నికల్లో ఖర్చు చేసి ఆర్థికంగా నష్టపోయినా తమను ఆదుకునే వారు కూడా లేరని అంటున్నారు. కోవూరు నియోజకవర్గం జనసేన నేత ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా ప్రస్తావించాలి. తాము అడుక్కుతింటున్నాపట్టించుకోరా? అని పవన్ కళ్యాణ్ ను ప్రశ్నించారంటే పరిస్థితికి అద్దం పడుతుంది.

**క్యాడర్ , లీడర్లలోనూ...**

ఇది కేవలం జనసేన నేతలు మాత్రమే కాదు. క్యాడర్ లోనూ, కాపు సామాజికవర్గంలోనూ ఇదే అభిప్రాయం ఉంది. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత తమను పూర్తిగా పక్కన పెట్టేశారని బహిరంగంగానే చెబుతున్నారు. నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు తమను పట్టించుకోవడం లేదని గోడు వెళ్లబోసుకుంటున్నా పట్టించుకునే వారు లేరని వారు ఆవేదన చెందుతున్నారు. కేవలం తన మంత్రిత్వ శాఖ విషయంపై చూసుకుంటూ పార్టీని పూర్తిగా వదిలేస్తే వచ్చే ఎన్నికల్లో జెండాను పట్టుకుని ఎవరు తిరుగుతారని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికలు జరిగి ఏడాది కాకముందే జనసేన క్యాడర్ లోనూ, నేతల్లోనూ, కాపు సామాజికవర్గంలోనూ పవన్ పై ఉన్న భ్రమలు తొలగిపోయాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

**జనంలో కూడా పలుచన...**

ఇక జనంలో కూడా పవన్ కళ్యాణ్ ఈ ఏడాది కాలంలోనే పలుచన అయ్యారని చెప్పక తప్పదు. ఎన్నికల ప్రచార సభల్లో ఊగిపోయిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన వెంటనే తలూపడం మినహా మరేమీ చేయలేకపోతున్నారన్న బలమైన అభిప్రాయం ప్రజల్లో ఉందన్నది అనేక సర్వేల్లో వెల్లడవుతున్న వాస్తవాలు. ప్రభుత్వంలో ఉంటూ అధికార పక్షాన్ని నిలదీయమని చెప్పడం లేదు కానీ కనీసం ముఖ్యమైన సమస్యల విషయంలో చంద్రబాబు నాయుడు వద్ద ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయకుండా వైసీపీని మళ్లీ అధికారంలోకి రానివ్వనంటూ శపథాలు చేసినంత మాత్రాన సరిపోదని సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముందుగా తమ పాలనపై సమీక్ష చేసుకుని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో భాగస్వామి కావాలని కోరుతున్నారు

# ఢిల్లీకి పార్శిల్ బాంబు రెడీ.. అధికారుల సోదాల్లో బయటపడిన నిజం

హైదరాబాద్ పెన్ పవర్:కరడు గట్టిన ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ ఆలీ అలియాస్ మన్సూర్ ఢిల్లీకి పార్శిల్ బాంబు పంపేందుకు సిద్ధం చేసినట్లు పోలీసుల సోదాల్లో వెల్లడయింది. రాయచోటిలోని ఇద్దరి ఇళ్లలో పోలీసులు సోదాలు చేసినప్పుడు కీలక విషయాలు బయటపడ్డాయి. సిద్ధిఖి ఇంట్లో పార్శిల్ బాంబులు కనుగొన్నారు. దీనిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఢిల్లీ చిరునామాతో పార్శిల్ చేసి సిద్ధంగా ఉన్నట్లు తెలుసుకున్నపోలీసులు ఢిల్లీలో పేలుళ్లకు ప్లాన్ చేశారా? అన్న కోణంలో దర్యాప్తు మొదలు పెట్టారు. ఇప్పటికే తమిళనాడు ఇంటలిజెన్స్ పోలీసులతో పాటు రాయచోటి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు కూడా త్వరతో రాయచోటి వచ్చి ఈ కేసును తాము తీసుకునే అవకాశాలున్నాయి. ఉగ్రమూలాలపై దర్యాప్తు కొనసాగుతుంది.

**మూడు ప్రధాన నగరాల్లో...**

మూడు ప్రధాన నగరాల మ్యాప్ లతో పాటు రైల్వే రూట్ మ్యాప్ దొరకడంతో దేశంలో ఎక్కడెక్కడ పేలుళ్లకు ఈ ఇద్దరు కరడుగట్టిన ఉగ్రవాదులు ప్లాన్ చేశారన్న విషయంపై ఆరా తీయనున్నట్లు తెలిసింది. సిద్దిఖీ ఇంట్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, మందుగుండు సామగ్రి, పాస్ పోర్టులు, బ్యాంకు పాస్ పుస్తకాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరి సెల్ ఫోన్ కాల్స్ ఆధారంగా ఎవరెవరితో టచ్ లో ఉన్నదీ తేల్చనున్నారు. ఎవరైనా ఇతర దేశాలలో ఉన్న ఉగ్రవాదులతో సంబంధాలున్నాయా? వీరికి నిధులు ఎక్కడి నుంచి అందుతున్నాయి? అన్న కోణంలోనూ పోలీసులు విచారణ ప్రారంభించారు. ఎన్ఐఏ అధికారులు రంగంలోకి దిగితే తప్ప పూర్తి స్థాయి విషయాలు బయటకు రావని చెబుతున్నారు.

**ఆర్థికసాయంపై ఆరా...**

విదేశాల నుంచి వీరికి ఆర్థిక సాయం అందించే అవకాశముందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీరిద్దరూ ఒకరు చిన్న బట్టల దుకాణం, ఒక కిరాణా షాపు నడుపుతూ గుట్టుగా నిధులను సేకరిస్తూ పెద్ద కుట్రకు ప్లాన్ చేశారని భావిస్తున్నారు. అందుకే బ్యాంకు లావాదేవీలను కూడా పరిశీలించాని నిర్ణయించారు. 1999 బ్లాస్ట్ ల తర్వాత తమను పట్టుకోలేదన్న ధీమాతో మరిన్న బాంబు దాడులకు వీరు పకడ్బందీగా ప్లాన్ చేసినట్లు అనుమానిస్తున్నారు. రిమాండ్ లో ఉన్న అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ ఆలీ అలియాస్ మన్సూర్ లను కస్టడీలోకి తీసుకుంటే తప్ప అసలు విషయాలు బయటకు రావు. ఇప్పటికే వారితో సన్నిహితంగా రాయచోటిలో మెలిగిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద ఢిల్లీతో పాటు వీరు ఏ ఏ నగరాల్లో బాంబు పేలుళ్లకు కుట్రపన్నారన్న విషయంపై పోలీసులు ఆరా తీసే పనిలో ఉన్నారు. ఎన్ఐఏ అధికారులు కూడా త్వరలోనే రాయచోటికి చేరుకుని ఈ కేసును టేకప్ చేసే అవకాశముంది.

# పాక్ లో బతకడమూ కష్టమేనా? ద్రవ్యోల్బణం దెబ్బకు భారీగా పెరిగిన ధరలు




హైదరాబాద్ పెన్ పవర్:పాకిస్తాన్ లో ఆర్థిక సంక్షోభం రోజురోజుకూ ముదిరిపోతుంది. దాయాది దేశంలో బతకడమూ కష్టంగానే మారింది. సాధారణ ప్రజల జీవన పరిస్థితులు దినదిన గండంగా మారాయి. కరోనా తర్వాత అనేక దేశాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. అందులో పాక్ ఒకటి. శ్రీలంకలో తలెత్తిన ఆర్థిక సంక్షోభం కూడా మనకు తెలుసు. ఇప్పుడిప్పుడే శ్రీలంక తేరుకుంటుంది. కానీ పాక్ మాత్రం తేరుకునే పరిస్థితుల్లో లేదు. పాక్ లో పెట్రోలు, డీజిల్ ధరలు చూస్తేనే భయమేస్తుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో ఆ ప్రభావం నిత్యావసరాలపై పడింది. దీంతో సాధారణ, మధ్యతరగతి ప్రజలు బతకలేక అవస్థలు పడుతున్నారు. గత కన్ని రోజుల నుంచి పాక్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు.

**ఆర్థిక కష్టాల నుంచి...**

ఆర్థిక కష్టాల నుంచి బయటపడేందుకు అనేక ప్రయత్నాలు పాక్ ప్రభుత్వం చేస్తున్నా అందులో నుంచి బయటపడేందుకు మాత్రం సాధ్యం కావడం లేదు. లీటరు పెట్రోలు ధర పాక్ లో రెండు వందల రూపాయలకు పైచిలుకు ఉండటంతో వ్యక్తిగత వాహనాలను పక్కన పెట్టేసే పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణా వ్యవస్థనే ఎక్కువ మంది ఉపయోగిస్తున్నారు. ప్రజా రవాణాకు ఉపయోగించే వాహనాల ఛార్జీలు కూడా విపరీతంగా పెరగడంతో పాక్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. గోధుమ పిండి దగ్గర నుంచి కొత్తిమీర కట్ట వరకూ ధరలు చుక్కలు చూపుతున్నాయి. ఇదంతా పెట్రోలు, డీజిల్ ధరలు విపరీతంగా పెరగడమే కారణమని అక్కడ పౌరులు గగ్గోలు పెడుతున్నారు.

**లీటర్ పెట్రోల్ ధర ఎంతంటే?**

పాకిస్తాన్ లో ప్రస్తుతం లీటరు పెట్రోలు ధర 233 రూపాయలకు చేరుకుంది. ఒక్కసారిగా ధరలు పెరగడంతో ప్రజలు ఆందోళనకు దిగారు. ఆందోళనకు దిగని ప్రజలను సైన్యం అణిచివేస్తుందే తప్ప ధరలను తగ్గించడం లేదు. పెట్రో ఉత్పత్తులపై రాయితీలను కూడా భరించలేని పరిస్థితుల్లో పాక్ ప్రభుత్వం ఉండటంతో ధరలు అనివార్యంగా పెరుగుతన్నాయి. ఇకలీటర్ డీజిల్ ధర 211 రూపాయలకు చేరుకుంది. ప్రభుత్వం ప్పటికే పెట్రోలు రాయితీలపై 120 బిలియన్లు వెచ్చిస్తుందని, ద్రవ్యోల్బణం స్థాయికి పెరగడంతో ఇక పెట్రోలు, ధరలు పెంచక తప్పదం లేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద పాకిస్తాన్ లో మాంద్యం దెబ్బకు ప్రజలు ఆకలితో అలమటించే పరిస్థితులు ఎంతో దూరంలో లేవని అంతర్జాతీయ విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు.

# గోల్డ్ లవర్స్ కు గుడ్ న్యూస్.. నేటి బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే?

హైదరాబాద్ పెన్ పవర్:బంగారం ధరలు మరింత పెరుగుతాయన్న అంచనాలతో పసిడిప్రియులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే శక్తికి మించిన ధరలు ఉన్నాయి. ముఖ్యంగా భారతీయ మహిళలు అత్యంత ఎక్కువగా ఇష్టపడే బంగారాన్ని కొనుగోలు చేయడానికి ముందుకు రావాలంటే కేవలం డిజైన్లు మాత్రమే సరిపోవు. సరిపడా ధరలు ఉండాల్సిందే. అయితే బంగారం ధరలు ఈ ఏడాదిలో వినియోగదారులకు చుక్కలు చూపుతున్నాయి. ధరలు పెరగడమే తప్పించి తగ్గడం అనేది చాలా అరుదుగా జరుగుతుంది. బంగారం అంటే బాగా ఇష్టపడే వారు సయితం దానిని ముట్టుకోవాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే జ్యుయలరీ దుకాణాల్లో గణనీయంగా అమ్మకాలు తగ్గాయి.

**అనేక కారణాలతో...**

ఇక బంగారం, వెండి ధరలకు అనేక కారణాలు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో చోటే చేసుకున్న పరిణామాలు, ద్రవ్యోల్బణం, డాలర్ తో రూపాయి తగ్గుదల, విదేశాల్లో నెలకొన్న మాంద్యం వంటి కారణాలు ధరల పెరుగుదలకు కారణాలుగా చెబుతున్నారు. యుద్ధాలు నిలిచిపోయినా ధరల పెరుగుదల మాత్రం ఆగడం లేదు. లక్ష రూపాయలకు చేరువలో ఉండటంతో బంగారం ధరలు ఎంత ప్రియమో వేరే చెప్పాల్సిన పనిలేదు. వెండి ధరలు కూడా అదే రేంజ్ లో కొనసాగుతున్నాయి. అందుకే ధరలు పెరుగుదలను చూసి పెట్టుబడి పెట్టే వారు సయితం బంగారం, వెండి కొనుగోలుకు ముందుకు రావడం లేదు. ఆరు నెలల నుంచి కొనుగోళ్లు జరగక వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు.

**స్వల్పంగా పెరిగి...**

ఇక సీజన్ తో సంబంధం లేకుండా బంగారం ధరలు పెరుగుతూనే ఉంటాయి. అయితే ప్రస్తుతం ఆషాఢమాసంలో బంగారం కొనుగోళ్లు పెద్దగా జరగవు. అయినాసరే ధరల పెరుగుదల మాత్రం ఆగడం లేదు. దేశంలో నేడు బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. వెండి ధరలు స్వల్పగా పెరిగాయి. పది గ్రాముల బంగారం ధరపై పది రూపాయలు తగ్గింది.

కిలో వెండి ధరపై వంద రూపాయలు పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో ఉదయం ఆరు గంటలకు నమోదయిన బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 90,490 రూపాయలుగా ఉంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 98,720 రూపాయలకు చేరుకుంది. కిలో వెండి ధర 1,19,900 రూపాయలుగా ట్రేడ్ అవుతుంది.

# నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక



బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో పాటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో మరో నాలుగురోజుల పాటు భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రానున్న నాలుగు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చెప్పింది. అనేక జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంతో పాటు మరికొన్నిచోట్ల బలమైన ఈదురుగాలులు వీస్తాయని కూడా వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని కూడా హెచ్చరించింది.

**భారీ వర్షాలు పడే అవకాశం...**

అదే సమయంలో కొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు పడతాయని, కోస్తాంధ్ర జిల్లాలైన కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. రాయలసీమలోని చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో మాత్రం తేలికపాటి జల్లులు పడతాయని, కొన్నిచోట్ల పిడుగులు పడే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

**ఈ జిల్లాల్లో మోస్తరు వర్షాలు...**

ఇక తెలంగాణలోనూ నాలుగు రోజుల పాటు భారీవర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. క్యుములో నింబస్ మేఘాల కారణంగా కొన్ని జిల్లాల్లో కుండపోత వర్షం కురుస్తుందని కూడా చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల,కుమరం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలోని పందొమ్మిది జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నందున జోరు వానలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది.

# పొన్నెకల్లు గ్రామ సభ రద్దు...రీజన్ అదేనా ?



**హైదరాబాద్ పెన్ పవర్:**గుంటూరు జిల్లా తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామ సభ శనివారం రద్దు చేస్తూ అధికారులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ గ్రామ సభ ఎందుకు రద్దు అయింది అంటే అమరావతి రాజధాని కోసం రెండవ విడత భూ సమీకరణగా నలభై నాలుగు వేల ఎకరాలను తీసుకోవాలని సీఆర్డీయే నిర్ణయించింది.

అయితే దీనికి సానుకూలంగా కొన్ని గ్రామాలు ఉంటే వ్యతిరేకంగా మరికొన్ని గ్రామాలు ఉన్నాయి. అలా పొన్నకల్లు గ్రామంలో భూ సమీకరణ కోసం గ్రామ సభను నిర్వహిస్తే అక్కడ ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. తమ భూములను తమ గ్రామాన్ని భూసమీకరణ నుంచి పక్కన పెట్టాలని గ్రామ సభకు వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో నినాదాలు చేశారు. అంతే కాదు అధికారులతో సైతం వారు వాగ్వాదానికి దిగారు. వారికి తాడికొండ టీడీపీ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఎంతగా నచ్చచెప్పినా వినలేదు. దాంతో చేసేది లేక గ్రామ సభను రద్దు చేసుకుంటున్నట్లుగా అధికారులు ప్రకటించారు. అంతకు ముందు ఎమ్మెల్యే ఆర్డీవో శ్రీవాస్ సహ ఇతర అధికారులు భూసమీకరణ మీద గ్రామస్తుల నుంచి ప్రజాభిప్రాయం కోసం సభను ఏర్పాటు చేశారు. అయితే తమ అభిప్రాయాలతో కాదు ఏకంగా గ్రామ సభనే రద్దు చేయాలని గ్రామస్తులు కోరడం విశేషం. తమకు భూములను ఇవ్వడం ఇష్టం లేదని చాలా మంది రైతులు చెబుతున్నారు. మరో వైపు అమరావతి రాజధాని కోర్ క్యాపిటల్ కి చుట్టుపక్కన ఉన్న పలు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏకంగా 44 వేల ఎకరాల భూములను సేకరించాలని సీఆర్డీయే నిర్ణయించింది. భవిష్యత్తు అవసరాల కోసమే కాకుండా అమరావతి రాజధాని ప్రపంచ రాజధానిగా మారడానికి ఈ వేల ఎకరాల భూములు అవసరమని సీఆర్డీయే భావిస్తోంది అయితే ఇక్కడ రెండు రకాల అభిప్రాయాలు రైతుల నుంచి వస్తున్నాయి. తమ భూములు ఇస్తామని కొన్ని గ్రామాల నుంచి రైతులు ముందుకు వస్తుంటే మరికొన్ని గ్రామాల రైతులు మాత్రం ససేమిరా ఇవ్వమని చెబుతున్నారు. దీంతో గ్రామ సభల వద్ద ఈ తరహా గందరగోళ పరిస్థితులు నెలకొంటునాయని అంటున్నారు. మరో వైపు చూస్తే భూములు ఇవ్వమని చెప్పే రైతాంగానికి నచ్చచెప్పాలని ప్రభుత్వం భావిస్తోంది అని అంటున్నారు. అయితే ఆ ప్రయత్నాలు ఎంతవరకూ విజయవంతం అవుతాయో తెలియదు కానీ ఈ గందరగోళం మాత్రం కచ్చితంగా అధికారంలో ఉన్న కూటమి పెద్దలకు ఇబ్బంది కలిగించేదే అని అంటున్నారు ఏది ఏమైనా రెండో విడత భూ సమీకరణ నోటిఫికేషన్ తరువాత పొన్నకల్లు గ్రామం దానిని వ్యతిరేకిస్తూ సంచలనం సృష్టించింది. మరి పొన్నకల్లు బాటలో ఇంకెన్ని గ్రామాలు నడుస్తాయో చూడాల్సిందే అని అంటున్నారు.

## హైదరాబాద్ లో భారీ వర్షం.. రహదారుల్లోకి చేరిన వర్షపు నీరు




**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో భారీ వర్షం పడుతుంది. సాయంత్రం ఐదున్నర గంటల నుంచి భారీ వర్షం మొదలవ్వడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సరిగ్గా కార్యాలయాలు వదిలే సమయంలో వర్షం పడటంతో రహదారులపైకి రాలేక ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు. నేడు శనివారం కావడంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు సెలవు కావడంతో కొంత రద్దీ తగ్గినా మిగిలిన ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల ఉద్యోగులు వర్షంలో చిక్కుకుపోయారు. దాదాపు అరగంట నుంచి కుండపోత వర్షం కురుస్తుండటంతో అనేక రహదారులపై నీరు ప్రవహిస్తుంది. అనేక ప్రాంతాలు హైదరాబాద్ లో తడిసి ముద్దయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారు.

**ఈ ప్రాంతాల్లో భారీ వర్షం...**

వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. ఈరోజు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. అయితే సాయంత్రం వేళ వర్షం కురియడంతో వీకెండ్ లో బయటకు వచ్చిన వారు తడిసి ముద్దయ్యారు. . దిల్ సుఖ్ నగర్, సరూర్ నగర్, అమీర్ పేట్, మాదాపూర్, కొండాపూర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, ఉప్పల్, రామాంతపూర్, మలక్ పేట్, ఎల్బీనగర్, సరూర్ నగర్, హయత్ నగర్, మెహిదీపట్నం, టోలీ చౌకి ప్రాంతంలో భారీ వర్షం కురుస్తుంది. దీంతో లోతట్టు ప్రాంతాల్నీ జలమయమయ్యాయి.సాయంత్రం కావడంతో ఇంకా వాహనాలు రోడ్డు పైకి చేరుకోవడంతో ట్రాఫిక్ సమస్యలు అనేక ప్రాంతాల్లో తలెత్తి ప్రజలు మాత్రం ఇబ్బందులుపడుతున్నారు. వాహనాలు రోడ్డుపైనే మొరాయిస్తున్నాయి.

**రహదారులు నీట మునిగి...**

సరూర్ నగర్ లోని కొన్ని ప్రాంతాలు, దిల్ సుఖ్ నగర్ లోని పి అండ్ టీ కాలనీ లోని కొన్ని ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరాయి. పలుచోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి తోడు బలమైన ఈదురుగాలులు కూడా వీస్తుండటంతో విద్యుత్తు అధికారులు సరఫరాను పలుచోట్ల నిలిపేశారు. ఆగకుండా వర్షం కురవడంతో అనేక చోట్ల నగరంలో విద్యుత్తు సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించినట్లుగానే ఈరోజుసాయంత్రం వర్షం పడుతుండటంతో చిరు వ్యాపారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైకి నీరు భారీగా చేరడంతో నాలా మూతలు తెరవద్దంటూ జీహెచ్ఎంసీ అధికారులు పౌరులు హెచ్చరిస్తున్నారు.

## చెల్లిని ప్రేమిస్తున్నాడని మర్డర్ చేసిన అన్న




**హైదరాబాద్ పెన్ పవర్:**చెల్లిని ప్రేమిస్తున్నాడని ఒక అన్న యువకుడిని మర్డర్ ను చేసిన ఘటన కాకినాడ జిల్లాలో జరిగింది. చెల్లిని ప్రేమిస్తున్నాడన్న అనుమానంతో యువకుడిపై కోపం పెంచుకున్న అన్న అతనిని మద్యం తాగుదామని పిలిచి మరీ హతమార్చాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. హత్య చేసిన తర్వాత కొన్ని రోజుల పాటు వేచి చూసి తానే ఈ హత్యచేసినట్లు అతను లొంగిపోయాడు. కృష్ణప్రసాద్ అనే యువకుడు కార్తీక్ అనే యువకుడిపై పగ పెంచుకున్నాడు. తన చెల్లిని ప్రేమిస్తున్నాడని, ప్రతి రోజూ ఫోన్ లో మాట్లాడుతున్నాడని అనుమానించి అతనిని హత్య చేయడానికి ప్లాన్ చేశారు.

**మద్యం పార్టీకి అని పిలిచి...**

పోలీసులు తెలిపిన కథనం ప్రకారం కాకినాడ జిల్లా పి. వేమవరం గ్రామానికి చెందిన నులకతట్టు కృష్ణప్రసాద్ తల్లిదండ్రులతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. ఇరవై రోజుల క్రితమే అతను గ్రామానికి తిరిగి వచ్చాడు. కిరణ్ కార్తీక్ తన చెల్లితో ఫోన్‌లో ఎక్కువగా మాట్లాడుతున్నాడని, ప్రేమిస్తున్నాడని అనుమానించిన కృష్ణప్రసాద్ అతన్ని మందలించాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. అయితే గత నెల 24న కృష్ణప్రసాద్, అతని స్నేహితుడు దూళ్లపల్లి వినోద్ కలిసి కిరణ్ కార్తీక్‌ను పార్టీ ఇస్తామని నమ్మించి బ్రహ్మానందపురం జగనన్న లేఅవుట్‌కు తీసుకువెళ్లారు. అక్కడ కార్తీక్ తలను నేలకేసి కొట్టి, గొంతు నులిమి హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని అక్కడే మట్టిలో పూడ్చిపెట్టి, రెండు రోజుల తర్వాత కృష్ణప్రసాద్ హైదరాబాద్ వెళ్లిపోయాడు.

**తల్లిదండ్రులు ఫిర్యాదుతో...**

కిరణ్ కార్తీక్ కనిపించకుండా పోవడంతో అతని తండ్రి వీరవెంకట రమణ గత నెల 27న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కూలీలకు ఎక్కువ డబ్బులు ఇచ్చాడని మందలించడంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి, మొబైల్ నంబర్ ఆధారంగా

దర్యాప్తు చేపట్టారు. విషయం బయటపడుతుందని భయపడిన కృష్ణప్రసాద్ సామర్లకోటకు చేరుకుని వినోద్‌ను తీసుకుని వీఆర్‌ఓ వద్దకు వెళ్లి తామే హత్య చేసినట్లు అంగీకరించి లొంగిపోయాడు. వీఆర్‌ఓ ఫిర్యాదుతో మిస్సింగ్ కేసును పోలీసులు హత్య కేసుగా మార్పు చేశారు. హత్య జరిగి పది రోజులు కావడంతో మృతదేహం కుళ్లిపోయింది. అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.